

## వరంగల్ ఎంపీ బరిలో రాజభద్రయ్య!

- బీజేపీ నుంచి బరిలో నిలిచే చాన్స్
- విద్యార్థి దశ నుంచే ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్‌లో చురుకైన పాత్ర
- నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు
- పరకాల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా రాజభద్రయ్య సేవలు..
- తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర
- అధిష్ఠానం పరిశీలనలో మార్త పేరు

7లో..


# వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 187 గురువారం | 25 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




# క్యాష్ బుక్‌లో.. కల్లోలం



వివరాలు 2లో..

- ఒకే రోజు అధిక సంఖ్యలో చెక్కుల జారీ
- కమీషన్ల కోసమే అంటూ ప్రచారం
- గుట్టు విప్పుతున్న నిఘా ఆఫీసర్లు
- కమిషనర్లతో పాటు ఇతరులపై ఆరా
- సహకరించని అధికారులపై ఉన్నతాధికారు లకు ఫిర్యాదు
- రికవరీ, సస్పెన్షన్, ప్రాసిక్యూషన్ అంటూ ప్రచారం

గ్రామ పంచాయతీ నుంచి పట్టణంగా అప్‌గ్రేడైన డోర్నకల్ మునిసిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలన్నీ క్యాష్ బుక్‌తోనే పెనవేసుకొని ఉన్నాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టెండర్ల ద్వారా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకపోగా వాటిని దారి మళ్లించి చేయని పనులు చేసినట్లు చూపిస్తూ నిధులను కాజేసినట్లు అందిన ఫిర్యాదులో క్యాష్ పుస్తకమే ప్రధాన ఎవిడెన్స్‌గా మారనుంది. మొదటి టర్మ్‌లోనే రూ.కోటికిపైగా అవినీతి జరుగగా ఆతర్వాతి కాలంలో అంతకు మించి అక్రమాలు జరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు మునిసిపల్ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుతో అవినీతి డొంక కదులుతోంది. ఇప్పటికే క్యాష్ పుస్తకాన్ని కలెక్టరేట్‌కు తరలించిన జిల్లా అధికారులు అక్రమంగా జారీ చేసిన చెక్కుల బాగోతం పనిపడుతున్నారు. ఎలాంటి బిల్లులు లేకుండానే ఒకే రోజు పెద్ద మొత్తంలో చెక్కుల జారీ వెనుక ఉన్నదెవరన్నదానిపై విచారణ జరుపుతున్నారు. అయితే ఇప్పటికే రికవరీ, సస్పెన్షన్, ప్రాసిక్యూషన్ అంటూ స్థానికంగా ప్రచారం సాగుతోంది. - వరంగల్ వాయిస్, డోర్నకల్



8లో

## వనదేవతలను దర్శించుకున్న.. ఎన్నికల కమిషనర్ పార్థసారథి

ఘన స్వాగతం పలికిన పూజారులు, అధికారులు




2లో

## ఓటింగ్ శాతం పెంచాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం
- ఓటరు ప్రతిజ్ఞ, ఫ్లాష్ మాబ్‌ల నిర్వహణ



2లో

## ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన గవర్నర్ తమిళి సై




**ఒకే రోజు అధిక సంఖ్యలో చెక్కుల జారీ**

**కమీషన్ల కోసమే అంటూ ప్రచారం**

**గుట్టు విప్పుతున్న నిఘా ఆఫీసర్లు**

**కమిషనర్లతో పాటు ఇతరులపై ఆరా**

**సహకరించని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**రికవరీ, సస్పెన్షన్, ప్రాసిక్యూషన్ అంటూ ప్రచారం**

# క్యాష్ బుక్‌లో.. కల్లోలం

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మునిసిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి ప్రజా సోమ్మును రికవరీ చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ నుంచి పట్టణంగా అప్ గ్రేడైన మొదటి టర్మ్ లోనే సుమారు ఒక కోటి రూపాయల అవినీతి జరిగిందని మునిసిపల్ పాలకవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు ఫిర్యాదు చేయడంతో అభివృద్ధి మాటున జరిగిన అవినీతి డొంక కదులుతోంది. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన కమిషనర్లు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై ఫిర్యాదు అందుకున్న జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ టెండర్ల ద్వారా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకపోగా వాటిని దారి మళ్లించి చేయని పనులు చేసినట్లు చూపిస్తూ నిధులను కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కలెక్టరేట్‌కు క్యాష్ బుక్..

పట్టణ అభివృద్ధికి కొనుగోలు చేసిన వాహనాలు, ఫర్నీచర్, స్టేషనరీతో పాటు ఇతర బిల్లుల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నిటిపై విచారణ జరిపించాలని ఫిర్యాదు చేయడంతో జరిగిన విషయంపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. మునిసిపాలిటీలో ఉన్న కీలక రికార్డులను సీజ్ చేసి వాటిని కలెక్టర్ కార్యాలయానికి తరలించారని తెలుస్తోంది. 2020-2023 వరకు జరిగిన లావాదేవీలను ప్రత్యక ఆడిటర్ ద్వారా క్షుణంగా పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. డోర్నకల్ కమిషనర్లుగా బట్టు తిరుపతి, శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన కాలంతో నుంచి నేటి వరకు జరిగిన బిల్లుల చెల్లింపులు, చెక్కులు ఇతర లావాదేవీలన్నిటిపై విచారణ జరుగుతున్నట్లు తెలియ వచ్చింది. అంతే కాకుండా ప్రత్యేక అధికారులు సైతం ఆన్ లైన్ లో జరిపిన లావాదేవీలతో పాటు ఇతర రికార్డులను కూడా పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ముఖ్యంగా బదిలీపై వెళ్తున్న అధికారుల నుంచి చార్జి స్వీకరించేటప్పుడు రికార్డులతో పాటు తీసుకునే క్యాష్ బుక్ ఇప్పుడు కీలకంగా మారింది. అప్పటి నుంచి నేటి వరకు బిల్లుల చెల్లింపులకు క్యాష్ బుక్ ఎలా వినియోగించారనేది ప్రస్తుతం తలెత్తుతున్న ప్రశ్న.

## వాటాలపై ఆరా..

కమిషనర్లతో పాటు ఇంకెవరు వాటాలు పుచ్చుకున్నారనే వాటిపై ఆరా తీస్తున్నారు. జరిగిన గోల్ మాల్ లలో ఎందరీ హస్తం ఉందని వాకబు చేస్తున్నారు. మ్యూటేషన్, లీవ్, బదిలీ, సస్పెషన్ ఎలా జరిగాయన్న విషయంలో ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలపై రిపోర్టులు తయారు చేస్తున్నారు. సహకరించని అధికారులపై కూడ ఉన్నతాధికారులకు ఇంటిలిజెన్స్ అధికారులు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. అవినీతి ఆధికారుల నుంచి రికవరీ, సస్పెన్షన్, ప్రాసిక్యూషన్ జరుగుతుందా లేక మరికొన్ని రోజులు నాన్చి మందు.. సోడ్ లో ఐస్ క్యూబ్ వేసి చల్లబర్చుతారా.. అనే సందేహం పట్టణ ప్రజలను హ్యాంగ్ ఓవర్ చేస్తోంది. ఇదే టాపిక్ వీకెన్డ్ నుంచి పట్టణంలో మౌత్ టాక్ గా మారింది.

# ఓటింగ్ శాతం పెంచాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం**

**ఓటరు ప్రతిజ్ఞ, ఫ్లాష్ మాబ్ ల నిర్వహణ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సీనియర్ (సిటిజన్స్) ఓటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించడంతోపాటు తొలిసారి ఓటు హక్కు వినియోగించుకొనున్న యువ ఓటర్లకు ఎపిక్ కార్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఫలితంగా సుమారు 20 వేల మంది యువ ఓటర్లు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజన్స్ 13 వేలు, పీడబ్ల్యు డీ ఓటర్లు 14 వేల వరకు ఉన్నారని వారు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న 600 మంది వృద్ధులు, పీడబ్ల్యుడీ ఓటర్లకు ఇంటి వద్దనే ఓటు వేసేలా హెూం ఓటింగ్ అవకాశం కల్పించామనన్నారు. ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదం ప్రజల్లోకి బలం గా వెళ్లిందని, తద్వారా ఓటింగ్ శాతం పెరిగిందని, పట్టణ, రూరల్ ప్రాంతాల్లో విపరీతంగా స్పందన లభించి గత అసెంబ్లీ ఎన్నికల్లో 78శాతం వరకు పోలింగ్ నమోదు కావడం విశేషమన్నారు. 362 మంది ట్రాన్స్ జెండర్‌లు ఓటర్లు గా ఉన్నారని, వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో ట్రాన్స్ జెండర్ లు ఎక్కువగా ఉన్నారని, ఇదే స్ఫూర్తి, ప్రేరణ తో ఇంట్లో ఉన్నవారు మాత్రమే కాకుండా, తమ చుట్టుపక్కల వారు, బంధువులను చైతన్య పరిచి ఓటింగ్ లో పాల్గొనేలా ప్రోత్సహించాలని, రానున్న ఎన్నికల్లో పోలింగ్ శాతం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యంగ్ ఓటర్లు తమ ఓటు ద్వారా సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకుంటారని, వారు ఓటు వేయడమే కాకుండా సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓటు వేసేలా తమవంతు బాధ్యతగా తీసుకొంటూ, స్వేచ్ఛా యుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఓటరు దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని ప్రదర్శించి, కార్యక్రమంలో పాల్గొన్న వారిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి, గత ఎన్నికల్లో ఓటరు చైతన్యంపై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్, కమిషనర్, ఆడిషనల్ కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంజీఎం కూడలిలో ఓటరు చైతన్యంపై విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది.

# గణతంత్ర వేడుకలకు సర్వం సన్నద్ధం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఖిలా వరంగల్ కుష్ మహల్ ఆవరణలో శుక్రవారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే తెలిపారు. గురువారం సాయంత్రం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 26న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారన్నారు.వేడుకలు సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి వరంగల్ వాసు చంద్ర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన గవర్నర్ తమిళి సై

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో మరో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం జరిగింది. గవర్నర్ కోట ఎమ్మెల్సీను గవర్నర్ తమిళి సై సుందర్ రాజన్ నియమించారు. దీంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్?లు నియమితులయ్యారు. గతంలో గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా బీఆర్ఎస్ కు చెందిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను పంపగా గవర్నర్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆ ఇద్దరి అభ్యర్థిత్వాలను రిజెక్ట్ చేశారు. అయితే గవర్నర్ తమిళి సై తమ అభ్యర్థిత్వాలను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు, కుర్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై హైకోర్టులో విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. వాదోపవాదాలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని.. భర్తీ ప్రక్రియను నిలిపేయాలని చెప్పలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పంపిన ఇద్దరి పేర్లను గవర్నర్ ఒకే చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే నలుగురు ఎమ్మెల్సీలను నియమించుకున్నారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు హక్కు

## ఓటరు అవగాహనపై అధికారుల ర్యాలీ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఓటరు అవగాహనపై జిల్లా కేంద్రంలోని (బంగ్లాస్ ఏరియా) పాత కలెక్టర్ కార్యాలయం నుంచి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ కె .వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డీవో రమాదేవితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన 14వ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ ను అధికారులతో చేయించారు. ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులను శాలువాతో సన్మానించారు. ఎన్నికలలో ఉత్తమ సేవలు అందించిన బూతు లెవల్ ఆఫీసర్లకు (బి ఎల్ ఓ) నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఓటు హక్కు అవగాహనపై వ్యాసరచన పోటీలలో విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకోని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటుందని అన్నారు. 2011 నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో పేద ధనిక చేయడం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు సమానమైన హక్కుగా పొందుతున్నారని భారత దేశ భవిష్యత్తు కచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బిఎల్ఓ లు, తహసిల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మన ప్రాచీన సాంప్రదాయాలను ఆచారాలను, సంస్కృతిని కాపాడుకోవడానికి ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు కురుమవాడలో తన తల్లిదండ్రులైన కీ.శే.మరుపల్ల లక్ష్మి-బక్కయ్య 35వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారిలో ప్రథమ బహుమతి మాటేటి నీరజ, ద్వితీయ బహుమతి మచ్చ గాయత్రి, తృతీయ బహుమతి గుడిమల్ల మాధురితో పాటు ఏడుగురికి కన్సోలేషన్ బహుమతులను కార్పొరేటర్ మరుపల్ల రవి అందజేశారు. ఏ పోటీలోనైనా పాల్గొన్న వారు పోటీతత్వంతో తమ ప్రతిభను కనబరిచినట్లయితే బహుమతులు పొందటానికి అవకాశాలుంటాయన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా పలు రంగాలలో రాణించటానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, మరుపల్ల కాళేశ్వర్, మరుపల్ల కుమారస్వామి, మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, మండల విజయ, కళ్యాణపు వెంకటేశ్వర్లు, మరుపల్ల శివ, మరుపల్ల గౌతమ్, అంకం రామనాథం, బిట్ల మహేష్, వంగరి సురేష్, షేర్ల శ్రీధర్, ఆమంచ రవి, అన్న దమయంతి, కళావతిదేవి, ఎలేంద్ర, లక్ష్మీ ప్రసన్న, దీపిక, రచనలు, న్యాయనిర్ణేతగా కళ్యాణపు వెంకటేశ్వర్లు వ్యవరించారు.

## మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో బుధవారం రాత్రి ఎస్సై వీరభద్రరావు అధ్వర్యంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా, సరియైన వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడిపించిన వారిపై జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ బయటకు వచ్చినప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. తల్లి తండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ నరేష్, సదానందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రమేష్ గౌడ్ రాజీనామా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం గత ఆరు నెలలుగా కష్టపడ్డ తనకు పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభించడం లేదని మనస్థాపనతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు.

## రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖల ఆధ్వర్యంలో రేషన్ వ్యవస్థను పటిష్టపరచడానికి భారత ఆహార సంస్థ (ఎఫ్ సీఐ) రైస్ మిల్లర్లను భాగస్వామ్యం చేస్తూ అమలు చేస్తున్న (సీఎంఆర్)కస్టమ్ మిల్డ్ రైస్ నిబంధనలు పాటించని రైస్ మిల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. ప్రజా పౌరసరఫరాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యం నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు.

## చలో హైదరాబాద్‌కు కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ 'బూత్ లెవెల్ ఏజెంట్స్'సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే సమావేశానికి గురువారం నడికూడ మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల బూత్ లెవెల్ ఏజెంట్స్, గ్రామ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లే బస్సును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత -మల్లారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి డాక్టర్.మలహాల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనా -ప్రతాప్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండీ మహబూబ్ పాషా, నడికూడ గ్రామ అధ్యక్షుడు తాళ్ల నవీన్, కంఠాత్మకూర్ గ్రామ అధ్యక్షుడు భైరపాక భద్రయ్య, చర్లపల్లి గ్రామ అధ్యక్షుడు చాడ రవీందర్ రెడ్డి, పులిగిళ్ల గ్రామ అధ్యక్షుడు బళ్ళు రమేష్, రాయపర్తి గ్రామ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, వరికోల్ గ్రామ అధ్యక్షుడు దేవు.రమేష్, వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అధ్యక్షుడు యర రఘు, కౌకొండ గ్రామ అధ్యక్షుడు మేకల చిరంజీవి, ధర్మారం గ్రామ అధ్యక్షుడు గడల రమేష్, బూత్ ఏజెంట్స్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఓటు వినియోగించాలి
## ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, కార్పోరేట్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు బి.వెంకటేశ్వర రావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, వి.తిరుపతిరెడ్డి విచ్చేసి ఉద్యోగులందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధమని, ఎవరూ ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా ఓటు వినియోగించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు కల్పించిన ఓటును ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సీజీఎంలు టి.సదర్ లాల్, టి.మధుసూదన్, వి.మోహన్ రావు, సి.ప్రభాకర్, రాజుచౌహాన్, అశోక్, రవీంధ్రనాథ్ , జీఎంలు, డీఈలు, ఇంజినీర్స్, అకౌంట్స్, పిఅండ్ జీ, ఆర్టిజన్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎఆర్ఐ తల్లితండ్రులకు బాసటగా నిలుస్తాం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అనేక కష్టనష్టాలు పడి విదేశాల్లో ఉన్నత చదువులకోసం వెళ్లిన పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలను అధిగమించేందుకు అన్నివిధాలుగా అండగా ప్రవాసి (ఎన్.ఆర్.ఐ )రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ బాసటగా నిలుస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నూకల అంజివర్ధన్ రెడ్డి తెలిపారు. అసోసియేషన్ జిల్లా ప్రథమ సమావేశం పర్కాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో మానుకోటలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి ఎన్ఆర్ఐ పేరెంట్స్ హాజరైన సమావేశానికి అంజివర్ధన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అనేకమంది రెడ్డి వర్గానికి చెందిన తల్లి తండ్రులు ఇక్కడ అమలవుతున్న రిజర్వేషన్ల మూలంగా ప్రభుత్వ ఉద్యోగాలు దొరకని నేపథ్యంలో కష్టాలకోర్చి, అప్పులుచేసి తమ పిల్లలను విదేశాల్లో ఉన్నత చదువుల కోసం పంపిస్తున్నారని తెలిపారు. అక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం అనేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. పిల్లలు అందుబాటులో లేక ఒంటరిగా మానసిక అందోళన చెందుతూ కాలం గడుపుతున్న తరుణంలో అసోసియేషన్ పక్షనా అండగా నిలుస్తామని చెప్పారు. అసోసియేషన్ లో సభ్యులుగా చేరాలని ఎన్ఆర్ఐల తల్లితండ్రులను కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోయగూర వెంకటరంగారెడ్డి, కోశాధికారి పింగిళి వీరారెడ్డి, గౌరవ సలహాదారులు కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, సీనియర్ ఎన్ఆర్ఐ మురళీధర్ రెడ్డి, రెంటాల కేశవ రెడ్డి, నూకల ఉషారెడ్డి, బొడిగం పద్మరెడ్డి, యాట రమణారెడ్డి, యాళ్ల పుష్పలత, పర్కాల హేమలత, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డు తహసీల్దార్ పర్కాల శ్రీనివాస్ రెడ్డి, నూకల బాలకృష్ణారెడ్డి, గుండా మధు రెడ్డి, కాల్సాని బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎన్ఆర్ ఐ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అడ్ హక్ కమిటీని ప్రకటించారు. పర్కాల శ్రీనివాస్ రెడ్డి గౌరవసలహాదారుడిగా, కన్వీనర్లుగా పర్కాల రవీందర్ రెడ్డి, కోకన్వీనర్లుగా డాక్టర్ పాల్వాయి సౌజన్య, నాయిని ఉమాదేవి, కృష్ణారెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, దేవుడి మధుసూధనా రెడ్డి, శ్యామల శ్రీనివాస రెడ్డి, పాశం మల్లారెడ్డిలను ఎన్నుకున్నారు.

# గొల్ల కురుమలు రాజకీయంగా ఎదగాలి

## కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గొల్ల కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కాజీపేటలోని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ గొల్ల, కురుమలు గొర్రెలు, మేకల కుటుంబాలు పెంపకం వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గొర్ల పెంపకం నమ్ముకుని తన జీవితాన్ని కుటుంబాలకు దూరంగా ఉంటూ కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ వృత్తిని ఆధునీకరించి, అభివృద్ధి చేయాలని చదువుకున్న యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొల్ల కురుమ వృత్తిలో చదువుకున్న యువతీ, యువకులకు 70 శాతం సబ్సిడీతో గొర్ల ఫామ్స్ కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు ప్రతినెల 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. చనిపోయిన గొర్లు, మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్ల పంపిణీ పథకాన్ని నగదు బదిలీ ద్వారా ప్రారంభించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ సొసైటీ ఎన్నికలు గతం లాగానే పశుసంవర్ధక శాఖ డాక్టర్ సమీక్షంలోనే జరగాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పెనపల్లి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి దాసరి శ్రీకాంత్, జక్కుల మల్లేశం, జయవర్ధన్, పంకర్ల కుమారస్వామి, వినయ్, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త ఆందోళనలు జయప్రదం చేయండి

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు ,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల వేదిక ఇచ్చిన దేశవ్యాపిత ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగానరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనదన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం జనవరి 26న ర్యాలీలు, ఫిబ్రవరి 16న సార్వత్రిక పారిశ్రామిక సమ్మె గ్రామీణ బందు జరగనున్నాయని, ఈ ఆందోళన పోరాట కార్యక్రమాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# మడికొండ పోలీసులకు అవార్డులు







**వరంగల్ వాయిస్, మడికొండ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. వారిలో మడికొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణు, హెడ్ కానిస్టేబుల్ జయరాజు, కానిస్టేబుల్ విజయ్ లు ఎంపికయ్యారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీజేపీ, సామాజగన్ మోహన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకతీయ హెరిటేజ్-2024 క్రీడా పోటీలు మూడో రోజు క్రికెట్, కోకో, వాలీబాల్ పోటీలు కాకతీయ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో షైన్ జూనియర్ కాలేజి చైర్మన్ కుమార్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడలు మానసికోల్లాసానికి తోడ్పాటుగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా నగరంలో ఉన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ శిరిష్మా, డాక్టర్ మేఘన, జనరల్ ఫిజీషియన్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా అదేవిధంగా యువతకు గుండెపోటు రాకుండా, మాదకద్రవ్యాలకు అదేవిధంగా ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమావేశానికి పరకాల శ్రేణులు



**వరంగల్ వాయిస్, పరకాల :** సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ఎల్ బీ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బూత్ లెవెల్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. ఈ సమావేశానికి పరకాల నియోజకవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరకాల నుంచి మూడు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను, డీసీసీ హనుమకొండ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, లక్ష్మీపురం ఎంపీటీసీ పల్లెబోయిన శ్రీనివాస్, పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, గాదె శంకరయ్య, ఇనగాల రమేష్, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, నాగారం గ్రామ ఉప సర్పంచ్ కోసరి రాజు, లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ ఆముదాలపెల్లి క్రాంతి, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

# బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశానుసారంగా జిల్లా ఆర్ఐ అడ్మిన్ అనిల్ కుమార్ సూచనలు మేరకు 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, నెహ్రూ సెంటర్, ఎఫ్ఆర్ఓ సెంటర్ మొదలగు రద్దీ ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కానీ, వ్యక్తులు కానీ కనిపిస్తే మహబూబాబాద్ బాంబ్ స్క్వాడ్ బృందానికి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. ఈ తనిఖీలలో పీసీ రామయ్య, నాగేష్, యాకయ్య, డాగ్ హ్యాండ్లర్ మురళి పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై పోలీసుల దాడి సరికాదు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో గురువారం పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దని, జీవో నెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోట్లాడుతున్నారు. అయితే విద్యార్థి పరిషత్, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పైన నిన్న పోలీసులు అత్యుత్సాహంగా జుట్టు పట్టుకొని బైక్ పైనుంచి లాగుతూ వెళ్లడం దారుణమన్నారు. ఒక విద్యార్థి నాయకురాలిపైన ఎందుకు ఈ పోలీసులకు ఇంత రాక్షసంగా వ్యవహరిచారో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థి వ్యతిరేక పోలడలకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంఘటనకు పూర్తిగా నైతిక బాధ్యత వహించాలన్నారు. అదేవిధంగా కారణమైన కానిస్టేబుల్స్ పై, సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనకు సిద్ధమవుతామని తెలియజేశారు.

# కొత్తకొండ జాతర హుండీ ఆదాయం రూ.27.22లక్షలు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** కొత్తకొండ వీరభద్రస్వామి జాతర హుండీ ఆదాయం రూ. 27.22లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. గురువారం స్వామివారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. కరెన్సీ 25,99,587, నాణాలు రూ. 1,22,358, విదేశీ నోట్లు 11, వెండి: 2కిలోల 730 గ్రాములు, బంగారం 1 గ్రాము వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూడల ప్రమీల, ఎంపీటీసీ రాజమణి, ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, సిబ్బంది రామకృష్ణారావు, సంజీవరెడ్డి, అర్చకులు వీరభద్రయ్య, శరత్ చంద్ర, రమేష్, శ్రీకాంత్, శివకుమార్ పాల్గొన్నారు.

# జాతీయ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఐదుగురి ఎంపిక



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** జనవరి 27నుంచి 31వరకు సరన్ బీహార్‌లో జరిగే 45వ జూనియర్ బాలికల జాతీయ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు టీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ హ్యాండ్‌బాల్ అకాడమీ రాయపర్తి నుంచి అమ్మాయిలలో ఐదుగురు ఎంపికయ్యారు. హ్యాండ్‌బాల్ కోచ్ తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ జట్టు కోచ్‌గా మీనా నామినేట్ చేయబడింది. ఎంపికైన వారిలో డి.సంధ్య, ఎస్.క్రియాణవేణి, మీనాక్షి,స్నేహ, భార్గవి ఉన్నారు.

# నవ యువ ఓటు నవభారత నిర్మాణానికి తోడ్పాటు

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 5000 కేంద్రాల్లో నిర్వహించిన నమో నవమతదాత సమ్మేళనం ("యువ ఓటర్స్ సమ్మేళనం") లో నవయువ ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లతో ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఇందులో భాగంగా హనుమకొండ కిషన్ పురలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. విలువైన ఓటుతో రాబోయే 25 సంవత్సరాల దేశప్రగతికి పునాది వేయాలని, వికసిత్ భారత్ 2047లక్ష్యంలో భాగస్వామ్యం కావాలని, సుస్థిర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రధాని నరేంద్రమోడీ యువతను కోరారు. కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిష్టర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, బీజేపీ నాయకులు గాదె రాంబాబు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సుంకరి శ్రీరాం రెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షుడు మదుచంద్ర యాదవ్, జిల్లా నాయకులు అరణ్య రెడ్డి, యువమోర్చ జిల్లా నాయకులు వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన దేశం భారత దేశమన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఎన్నికల సంఘం తరుపున నూతన ఓటర్ల నమోదు కోసం గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు కూడా వారి వివరాలను ఓటర్ లిస్టులో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ దేశ భవిష్యత్తు యువతదే కాబట్టి, దేశ అభివృద్ధిలో యువతదే కీలక పాత్ర అని ఈ దేశాన్ని ప్రపంచంలో ముందుంచడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు.

## బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ 14వ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఓటు ప్రాముఖ్యత, భారత ఎన్నికలు అను విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో భీమారం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినిలు గ్రావిటీ వాల్ పెయింటింగ్‌లో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ హేమలత గైడ్ టీచర్ నీలిమ, విద్యార్థినిలు మహతి శ్రీ, శ్రీజ, సౌందర్య, సుస్మితలు ప్రశంసా పత్రాలు, పదివేల నగదు అందుకున్నారు.

## తుమ్మనపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కూరపాటి హాస్పిటల్ వారి కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం తుమ్మనపల్లి గ్రామ పెద్దల కోరిక మేరకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో 150మందికి పైగా పాల్గొనగా ఉచితంగా షుగరు, బీపీకి సంబంధిత పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో కొత్తగా 30మందికి వ్యాధి నిర్దారణ జరగగా ప్రత్యేక డయాబెటాలిజిస్టు డాక్టర్ వారికీ ఆహార సంబంధిత నియమనిబంధనలు సూచించి ఉచితంగా మందుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ కూరపాటి రమేష్, రాధిక, డాక్టర్ ప్రజ్ఞా రెడ్డి (డయాబెటాలిజిస్టు ), డాక్టర్ అనూష (స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు), తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ మిగతా పెద్దలకు హాస్పిటల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** టీఎస్‌పీఆర్‌టీయూ ఖిలా వరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో డైరీ 2024 ఆవిష్కరణ కార్యక్రమం మండల వనరుల కేంద్రం(ఎంఆర్సీ) వరంగల్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ హాజరై తన చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ మండల అధ్యక్షుడు మేచినేని సరిత, ప్రధాన కార్యదర్శి నెల్లూరి పూర్ణచందర్ రావు, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడు మిత్తింటి శ్రీనివాస్, తోట భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు వన్నం రవీందర్, కృష్ణ కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షుడు సోల శ్రీనివాస్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఎన్ కవిత, వరంగల్ మండల పీఆర్ టీయూ అధ్యక్షుడు కొండి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ఎంఆర్ సీ కార్యాలయ సిబ్బంది స్వర్ణ, యాదగిరి, పూర్ణిమ, సీఆర్పీలు పాల్గొన్నారు.

## బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన అజీజ్ ఖాన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదారాబాద్ లాల్ బహదూర్ స్టేడియం లో జరిగిన టీపిసిసి రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సదస్సుకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి వెళ్ళే బస్సులను జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదస్సుకు బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు బయలు దేరి వెళ్లారు.

## రేగొండలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



**వరంగల్ వాయస్, రేగొండ :** మండల కేంద్రంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారిపై ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర గురువారం సాయంత్రం రేగొండ ఎస్సై రవికుమార్ ఆదేశాల మేరకు ఏఎస్సై ఓంపాల్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై ఓంపాల్ మాట్లాడుతూ వాహనదారులు సరైన పత్రాలు ఉంచుకోవాలని, లేకుంటే వాహనాలు నడపకూడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేగొండ మండలంలోని ప్రతి రోజూ డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమావేశానికి మండల శ్రేణులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ 'బూత్ లెవెల్ ఏజెంట్స్' సమావేశానికి గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే సమావేశానికి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన నాయకులు తరలివెళ్లారు. వారు వెళ్లే వాహనానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ సీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ ఎంపీపీ ముద్దం సాంబయ్య, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, సర్పంచ్ కంచ రవికుమార్, మాజీ సర్పంచులు సామెల్, ఉడుత మహేందర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ ఖాజా, అన్ని గ్రామాల అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఎగితే లింగయ్య, కిన్నెర ప్రేమ్ చంద్, అలువాల రవి, ఎర్ర శివారెడ్డి, పల్లె ప్రసాద్, కళింగ రాజు, కుమారస్వామి, ఎలగొండ రాజు, నేరెళ్ల రమణారెడ్డి, గన్నారం భాస్కర్, జింక అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి ఎంపీపీ పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాలేశ్వరం నరసయ్య తల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించింది. గురువారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఐదువేల నగదు ఆర్థిక సహాయం అందించారు. నరసింహులపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోనే నాగరాజు తండ్రి చిన్న కొమురయ్య ఇటీవల మరణించగా ఎంపీపీ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రేణిగుంట్ల సదయ్య, సర్పంచు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ లు ధైనంపల్లి సుమన్, సరోజన మల్లయ్య, రిటైర్డ్ టీచర్ బలిజె నర్సింహారాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్, చిలుకయ్య, నాయకులు త్రిపురాల శ్రీనివాస్, మోహన్, కరణ్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం



**వరంగల్ వాయిస్, కేయూ :** జనవరి 25 జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీలోని హిస్టరీ అండ్ టూరిజం సెమినార్ లో గురువారం సదస్సు నిర్వహించారు. పర్యాటక రంగం ఆవశ్యకత, సస్టైనబుల్ జర్నీస్ టైం లెస్ మెమోరీస్ అనే అంశం మీద, భారత దేశ ఆర్థిక రంగానికి పర్యాటక రంగం ఏ విధంగా వెన్నుముకగా మారాలో దాని ప్రాముఖ్యం ఏమిటో విశ్వవిద్యాలయ చరిత్ర, పర్యాటక విద్యార్థులకు తమ సందేశం ద్వారా యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేష్ లాల్, ఇంచార్జి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బ్రహ్మం, పర్యాటకశాఖ ఆచార్యులు డాక్టర్ రాజ్ కుమార్, నరేందర్, నాగేశ్వర్ రావు, బి. శ్రీధర్ లు తెలియజేశారు. పరిశోధక విద్యార్థులను శోధనలు పర్యాటక రంగం గురించి ఏ విధంగా జరపాలో, విద్యార్థులకు పర్యాటక రంగంపై ఎలాంటి అవగాహన ఉండాలో డాక్టర్ కృష్ణ సుమంత్ వివరించారు. అనంతరం విద్యార్థులకు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రతిభా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం




**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని, 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొంది తప్పనిసరిగా వినియోగించుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ సురేందర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ర్యాలీని ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటును ఆయుధంగా వాడుకోవాలన్నారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు ఏటా జనవరి 25న ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు.అలాగే రాజ్యాంగ బద్ధంగా వచ్చినటువంటి ఓటును అమ్ముకోమని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మా ఓటు హక్కును వినియోగిస్తామని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, డిప్యూటీ తహసీల్దార్ రజాక్, ఆర్ఐ నరేష్ కుమార్, ఎస్ఐ ఎన్ రవి కుమార్, సర్పంచ్ ఏడునూతుల నిశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, ఎంపీఓ గడ్డం రాంప్రసాదరావు, ఏపీవో జహీర్ పాషా, పంచాయతీ కార్యదర్శి పోశాల కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అంగన్వాడీ, బీఎల్వోలు బండి ఉమామహేశ్వరి, మాడగాని సుజాత, కొంకాల పుష్పలత, వివిధ శాఖల అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును ఆయుధంగా మలచుకోవాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరూ శక్తివంతమైన ఆయుధంగా మలచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.గురువారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధులు, దివ్యాంగులు, యువ ఓటర్లతో సమావేశం ఏర్పాటు చేస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో అతిశక్తివంతమైన ఆయుధంగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు విశిష్టత పై నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. 18 సంవత్సరములు నిండిన యువ ఓటర్లకు ఓటర్ గుర్తింపు( ఏపిక్ )కార్డులను అందజేశారు. నిష్పక్షపాతంగా ఉంటూ సుదీర్ఘ కాలంగా ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటూ ఉన్న వృద్ధులను పూలదండలు వేసి శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డిఏ పీడీ సన్యాసయ్య, ఎలక్షన్ విభాగం అధికారులు పవన్, దివ్యాంగుల ఓటర్లు, వయోవృద్ధుల, యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**వరంగల్ వాయిస్, మరిపెడ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మరిపెడ, అన్ని పోలింగ్ స్టేషన్లలో ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. మరిపెడ మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. డీగ్రీ కాలేజి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాంపురం, సోషల్ వెల్ఫర్ స్కూల్ విద్యార్దిని, విధ్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద మానవహారంతో పతిజ్ఞ చేశారు. తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీనియర్ సిటిజన్, నూతన ఓటర్లను సన్మానం చేశారు. ముగ్గుల పోటీలలో గెలుపోందిన, పాల్గొన్న వారందరికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యాలయములో తొర్రూరు రెవెన్యూ డివిజినల్ అదికారి నరసింహారావు, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ శారదా రవీందర్, తహశీల్దార్ సైదులు, ఎంపీడీఓ ధన్ సింగ్, జడ్పీఎస్ఎస్ సీతారంపురం, డీగ్రీ కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్ధులు, బీఎల్ఓలు తహశీల్దారు ఆఫీస్ స్టాప్ పాల్గొన్నారు.

# అత్యంత విలువైనది ఓటు హక్కు

## జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

**వరంగల్ వాయిస్, జనగాం :** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రేపు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్‌లు మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఓటు హక్కుపై ప్రదర్శించిన నాటికలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. అలాగే దేశభక్తి గీతాలపై వివిధ పాఠశాలల విద్యార్థులు వేసిన డాన్సు అందరినీ అలరించాయి. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు నృత్య ప్రదర్శనలు, నాటికలు అలాగే పాటలు పాడిన విద్యార్థులను ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం సీనియర్ సిటీజన్లను, యువతను, ట్రాన్సజెండర్లను ఘనంగా సన్మానించారు. అంతకుముందు



అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్,రోహిత్ సింగ్, లు అంబేద్కర్ చౌరస్తా జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించి, కలెక్టరేట్ మీదుగా ఎన్ఎంఆర్ గార్డెన్ కు ఓటరు అవగాహన ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఆర్డీవో మురళీ కృష్ణ, డీఈఓ రాము, డీఐఈఓ శ్రీనివాస్, ఏఓ రవీందర్, డీడబ్లూఓ జె.జయంతి, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పౌరులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** 18 సంవత్సరాల నిండిన ప్రతి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో నేషనల్ ఓటర్స్ డే పురస్కరించుకొని నేషనల్ ఓటర్స్ డే కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు వేయడం ద్వారా ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యంలో ముఖ్య పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ముఖ్యంగా మారిందని, అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలన్నారు. అందుకే నేషనల్ ఓటర్ జరుపుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్ స్పెక్టర్ దేవేందర్, వార్డు ఆఫీసర్స్, పట్టాభి, కనకరాజు, ప్రభాకర్, రాము, రేణుక, బిల్ కలెక్టర్లు వెంకన్న, ప్రశాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయడం పౌరుడి బాధ్యత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు ముఖ్యమైనదని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పక ఓటరుగా నమోదు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అది వారి బాధ్యత అని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. గురువారం నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా హనుమకొండలో జరిగిన ఓ సమావేశంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముకని ఓటర్ గా నమోదై ఎన్నికల సమయాన ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ఓటర్ నమోదు కొరకు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రానున్న పట్టభద్రుల ఎన్నికలలో కూడా డిగ్రీ పూర్తి చేసిన వారు తప్పక ఓటరుగా నమోదు కావలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఓటర్లుగా నమోదు కావచ్చునని ఆయన తెలిపారు.

## జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞ




**వరంగల్ వాయిస్, కాటారం:** భారత ఎన్నికల సంఘం పిలుపు మేరకు గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయా మండలాల తాసిల్దారుల ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీలు నిర్వహించి, గ్రామ కూడళ్ల వద్ద పౌరుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు నమోదు చేసుకోండి అంటూ నినాదాలు చేశారు. కాటారం మండలం గారేపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కాటారం తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రేషన్ షాపు డీలర్లు, రెవెన్యూ సిబ్బంది, పౌరులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు.

## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, రేగొండ :** పట్టభద్రులందరూ తప్పని సరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని యువజన నాయకులు సాయికుమార్ అన్నారు. వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్నాయి. కాబట్టి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని యువజన నాయకుడు సాంబారి సాయికుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలోనే జరగనున్నాయని, కాబట్టి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో సంబంధిత డిప్యూటీ తహసీల్దార్ ఆఫీస్‌లో గాని నమోదు చేసుకోవాలన్నారు.









విద్యార్థి దశ నుంచే ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్‌లో చురుకైన పాత్ర

నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు

పరకాల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా రాజభద్రయ్య సేవలు..

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర

అధిష్ఠానం పరిశీలనలో మార్త పేరు

# వరంగల్ ఎంపీ బరిలో రాజభద్రయ్య!



- గడ్డం కేశవమూర్తి

## బీజేపీ నుంచి బరిలో నిలిచే చాన్స్

**లోక్‌సభ ఎన్నికల నగారా మోగనున్న వేళ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీ స్థానాలు ఉండగా.. అన్నీ పార్టీల్లో టిక్కెట్ల కోసం ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ ఉండనున్నది. ఈ నేపథ్యంలో టిక్కెట్ దక్కించుకునేందుకు ఇరుపార్టీల నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా బీజేపీ నుంచి పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య బరిలో నిలిచేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుతున్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమేందర్‌రెడ్డిని కలిసి తన మనసులోని మాట చెప్పారు. విద్యార్థి దశ నుంచి చురుకైన పాత్ర పోషించానని ఎలాగైనా వరంగల్ ఎంపీ టిక్కెట్ ఇప్పించాలని కోరినట్లు సమాచారం..**

### విద్యార్థి దశ నుంచి రాజకీయ ఓనమాలు..

పరకాల పట్టణంలోని మాదారానికి చెందిన మార్త రాజభద్రయ్య సేవాతత్పరుడు.. ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్‌లో క్రియా శీలక కార్యకర్తగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని నిర్బంధాలు ఎదురైనా స్వరాష్ట్రం కోసం తెగించి కొట్లాడాడు. ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి ఊపిరిపోశారు. అంతే కాకుండా జన సంఘ్ నుంచి పరకాలలో చందుపట్ల జంగారెడ్డి విజయకేతనం ఎగురవేశారు. ఆ తర్వాత బీజేపీ నుంచి జంగారెడ్డితో పాటు జయపాల్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. జంగారెడ్డి హనుమకొండ పార్లమెంట్ స్థానం ఎంపీగా కూడా గెలిచారు. పరకాలలో బీజేపీకి బలమైన క్యాడర్ ఉండటం.. ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం ఉండటంతో గెలుపు సాధ్యమైందని రాజకీయ విశ్లేషకులు అంటుంటారు. అయితే, విద్యార్థి దశ నుంచి రాజభద్రయ్య ఏబీవీపీలో ఆర్ఎస్ఎస్ పరకాల శాఖలో కొనసాగారు. ఎంఏ, బీఈడీ, ఎంబీఏ పూర్తి చేసిన ఆయన.. 2004లో వీవీఎన్ కోఆపరేటివ్ విద్యాసంస్థను స్థాపించి, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ పరకాల డివిజన్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అంతేకాకుండా, తెలంగాణ ఉద్యమం, సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో ఓ పలుమార్లు అరెస్టు కూడా అయ్యారు. అలాగే మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ క్రమంలో ఆయనకు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి.

### పరకాల తొలి మున్సిపల్ చైర్మన్

రాజకీయల్లో చురుగ్గా ఉండే రాజభద్రయ్య పరకాల మున్సిపాలిటీ ఏర్పాటు తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 20వ వార్డు నుంచి బరిలో దిగి కౌన్సిలర్‌గా విజయ భేరి మోగించారు. మెజార్టీ కౌన్సిలర్ల మద్దతుతో పరకాల మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్మన్‌గా రాజ భద్రయ్య బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో పరకాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోడ్ల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. మురుగు కాల్వలు నిర్మించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు వరసలో నిలిపారు. దీంతో ఆయన కలెక్టర్ నుంచి అవార్డును సైతం స్వీకరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున విస్తృతంగా ప్రచారం చేశారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అంతేకాకుండా, ఆయనకు పరకాల నియోజకవర్గవ్యాప్తంగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది.

### నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు..


పట్టుదల, ఆత్మవిశ్వాసం రాజభద్రయ్య సొంతం.. "అన్నా అంటే నేను ఉన్నా' అని అండగా నిలిచేతత్వం ఆయనది. నమ్ముకున్నవారికి ఆపద వచ్చిందంటే తనకు ఆపద వచ్చినట్లుగా భావిస్తారు. వారిని అక్కున చేర్చుకుని భరోసా కల్పిస్తారు. అంతేకాదు, బీజేపీ పార్టీ అధిష్టానం దృష్టిలో కూడా నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు ఉంది. పార్టీకి విధేయుడిగా ఉండటంతోపాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారనే పేరుంది.

### రాజభద్రయ్యకు టిక్కెట్ కేటాయిస్తే ఎలా ఉంటుంది..?

పరకాల తొలి మున్సిపాల్ చైర్మన్ రాజభద్రయ్య విద్యార్థి దశ నుంచి బీజేపీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంట్ టిక్కెట్ రాజభద్రయ్యకు కేటాయిస్తే ఎలా ఉంటుందనే దానిపై కూడా రాష్ట్ర బీజేపీ నాయకులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఒకవైపు నిర్బంధాలు.. మరోవైపు కేసులు పెట్టినా.. నమ్మిన సిద్ధాంతం కోసం ముందుకు కదిలారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీ విధేయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మచ్చలేని నాయకుడిగా అధిష్ఠానం వద్ద పేరుంది. యువకుడు, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక కావడం.. ప్రత్యర్థుల వ్యూహాలను సైతం తిప్పిగొట్టగల సామర్థ్యం ఉండటంతో ఆయన పేరు అధిష్ఠానం పరిశీలించే అవకాశం ఉందని, ఆ పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు. యువతకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడంలో ఎప్పుడు ముందుంటారు. వారిని చదవు, ఆట, పాటలు, ఇటు రాజకీయ, అటు సేవా రంగంలో యువతను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. తనకు తోచిన సాయం చేస్తూ యువతకు వెన్నుదన్నుగా ఉంటూ సేవా దీప్తి.. యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

### జనం బలం ఉన్న నేత..

నేటి సమకాలీన రాజకీయాలపై డబ్బు ప్రభావం ఉంది. ఇలాంటి పరిస్థితులను సైతం ఆయన ఎదుర్కొవడానికి వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. ఆర్థిక బలం అంతంత మాత్రమే అయినా.. జనం బలం ఉందని, ప్రజలే తన బలం.. బలగం.. తన గళమని మార్త రాజభద్రయ్య చెబుతున్నారు. బీజేపీ అధిష్ఠానం తనపై నమ్మకం ఉంచి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో పార్టీ ఏ టాస్క్ ఇచ్చినా విజయవంతంగా పూర్తి చేశానని, పార్టీ విధేయుడిగా ఉన్నానని పేర్కొన్నారు.



# వనదేవతలను దర్శించుకున్న..
# ఎన్నికల కమిషనర్ పార్థసారథి

## ఘన స్వాగతం పలికిన పూజారులు, అధికారులు



**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం సమ్మక్క-సారలమ్మలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులకు ఎత్తు బంగారం, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించారు. వనదేవతల దర్శనానికి వచ్చిన పార్థసారథి కుటుంబనికి పూజారులు, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ, మేడారం ఈవో రాజేంద్రం, తాడ్వాయి తహసిల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### మహా జాతర మేడారం.. : పార్థసారథి

మేడారం మహా జాతర.. పచ్చని అడవుల మధ్య జరిగే అతిపెద్ద వేడుక. లక్షలాదిగా తరలివచ్చే భక్తులు.. ఎక్కడ చూసినా జనంతో కోలాహలంగా కనిపించేంది. 2002 సంవత్సరంలో తాను ఉమ్మడి వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసిన సందర్భంలో జాతర విజయవంతానికి చేసిన విశేష కృషిని నెమరు వేసుకున్నారు. రహదారుల విస్తరణ, మంచినీరు, సానిటేషన్, విద్యుత్ వెలుగులు, స్నానపు ఘట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశామన్నాం. రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆర్టీసీ బస్సుల్లోనే భక్తులు ఎక్కువగా వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నాం. క్యూ లైన్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూశాను. జాతరకు మూడు నెలల ముందు నుంచే అప్పటి కలెక్టర్ ఎన్.శివశంకర్ తో అభివృద్ధి పనులు ప్రారంభించి సకాలంలో జాతరలో పనులన్నీ పూర్తి చేశాం. పోలీసు, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖలన్నింటినీ సమన్వయపరిచి పూర్తిస్థాయిలో వినియోగించాం. సమ్మక్క-సారలమ్మ తల్లుల మహిమతో జాతరను పూర్తిగా విజయవంతం చేశామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందిని, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను సంపూర్ణంగా వినియోగించుకున్నామన్నారు.

### తల్లుల సేవలో..

గత రెండు దశాబ్దాలుగా మేడారం తల్లుల సేవలో తమ కుటుంబం పునీతమవుతున్నదని పార్థసారథి ప్రకటించారు. ప్రతి జాతరకు మేడారానికి కుటుంబ సభ్యులతో వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నామన్నారు. తాను ఏ స్థాయిలో ఉన్నా ప్రతి జాతరకు సకుటుంబ సపరివారంగా ఆనవాయితీగా సాగుతోందన్నారు. కుటుంబ సభ్యులం మేడారం వచ్చామంటే ఎంతో అనుభూతితో తిరిగి వెళ్తామన్నారు. కారడివిలో జరిగే మేడారం మహా జాతర గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ పెద్ద సవాలుగా మారిందన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగం పెరుగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వెళ్లే శబరిమల, తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలు చేస్తున్నారని, అక్కడ అనుసరిస్తున్న పద్ధతిని మేడారం జాతరలోను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సారి ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే మేడారం మహా జాతరను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ చిట్ల పార్థసారథి కోరారు.





# అండగా నిలవండి..
## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర కార్యవర్గం అండగా ఉంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక ,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు.



# పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి
### జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళసై
### ఓటర్లపై ఒత్తిడి తేవడంపై ఆగ్రహం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గవర్నర్ తప్పుబట్టారు. ఓటు వేయకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ... ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు.

# ఏసీపీ విజయ్ కుమార్‌కు ఉత్కృష్ట సేవ పథకం



**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న కూజ విజయ్ కుమార్ కు అత్యున్నత ఉత్కృష్ట సేవ పథకం లభించింది. 2018-19 సంవత్సర కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన సమయంలో నిర్దిష్ట స్థాయి ప్రొఫెషనలిజం, సుదీర్ఘమైన, నిష్కలంకమైన సేవలకు గుర్తింపుగా ఈ సేవ పథకం లభించింది. ఈ నెల 26 రిపబ్లిక్ డే సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్కృష్ట సేవ పథకాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ విజయ్ కుమార్ కు పోలీస్ శాఖ సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ మోటివేటర్ కోడిమాల శ్రీనివాసరావు




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** జిల్లా స్లీప్ అధికారులు గురువారం నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొడిమాల శ్రీనివాసరావును ఉత్తమ ఓటర్ మోటివేటర్ గా గుర్తించి జిల్లా అధికారులు అభినందించారు. గత 14 సంవత్సరములుగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ర్యాలీలు, నుక్కడు స్కిట్ ప్లే, వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచి అత్యధిక యువతను ఓటర్లుగా నమోదు చేయించి ఓటింగ్ లో పాల్గొనే విధంగా ప్రజలను చైతన్యపరచడంలో శ్రీనివాసరావు ముందు వరుసలో ఉన్నారు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రావుకు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మెమొంటోను అందించి అభినందించారు. వీరిని కళాశాల యాజమాన్యం, విద్యార్థులు అభినందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com